

# అడవి బిడ్డల ఆత్మబంధువు

# డాక్టర్ బాబురావు

## వైద్యంలోనే కాదు.. సామాజిక సేవలోనూ బాసట

- అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎంతోమందికి చేయూత
- కొమరం భీమ్ నగర్ గిరిజనులకు దుప్పట్లు, దోమతెరలు, స్నాక్స్ అందజేత
- హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ




**కొత్తగూడెం, డిసెంబర్02(కెరటం ప్రతినిధి)**

అడవి బిడ్డల ఆత్మబంధువులా కొత్తగూడెం పట్టణంలోని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ బాబురావు వైద్యంలోనే కాదు.. మట్టి మనుషులకు సామాజిక సేవలోనూ బాసటగా నిలుస్తున్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తుడడంతో పాటుగా వారి ఇబ్బందులను సైతం తెలుసుకుంటూ తనవంతు అండగా నిలుస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల పరిధిలోని కొమరం భీమ్ నగర్ అనే గిరిజన గ్రామంలో గిరిజనులు గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ దుప్పట్లు, దోమతెరలు, స్నాక్స్ అందించడం జరిగింది. విష జ్వరాల తీవ్రత పెరగడంతో దోమల ద్వారా జ్వరాలు అధికంగా పెరగడంతో వారికి దోమతెరలు సైతం వితరణ చేయడం జరిగింది. అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు దోమతెరలు, దుప్పట్లు, స్నాక్స్ గిరిజనులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమృత హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జయ, ఫౌండేషన్ సభ్యులు వినయ్, రవితేజ, దిలీప్, కీర్తన్, లెంటిల్, కళ్యాణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతాం

- మేము ఎవరికీ తక్కువేం కాదు
- చట్టసభల్లో మాకు రాజ్యాధికారం కావాలి
- ఆల్ ఇండియా రజక సంఘం ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరి

**కొత్తగూడెం, డిసెంబర్02(కెరటం ప్రతినిధి)**

అగ్రకుల నేతల పెత్తనం ఇంకెన్నాళ్లు సాగదు. మేము ఎవరికీ తక్కువేం కాదు చట్టసభలో మాకు రాజ్యాధికారం కావాలి. జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలో రజకుల సత్తా చాటుతామని ఆల్ ఇండియా రజక సంఘం ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని సింగరేణి ట్రాన్సిట్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో రజకులు అనేక వివక్షతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రజకుల సంక్షేమాన్ని విస్మరించిందని రజకులకు సమకూర్చాల్సిన ప్రయోజనాలను సమకూర్చడంలో వెనుకబాటుతనంగా మారిందని ఆరోపించారు. అగ్రకులాలే రాజ్యమేలుతున్నారని ఎన్నాళ్ళు ఈ వివక్షత విడనాడాలని రాష్ట్రంలో రజకులందరిని ఏకం చేసి చట్టసభలు రాజ్యాధికారాన్ని సాధించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సర్పంచ్ నుంచి ఎంపీ ఎన్నికల వరకు రజక జాతి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారని. స్పష్టం చేశారు. జరగబోయే ఎన్నికల్లో రజకుల సత్తా ఏంటో చూపెడతామని స్పష్టం చేశారు. రజకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని అన్ని వర్ణాలకు దీటుగా తాము కూడా బరిలో ఉంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రాల దుర్గయ్య. జిల్లా అధ్యక్షులు సుంకర అజిత్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల రమేష్ యూత్ కార్యదర్శి ఇంద్రాల మురళి యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంద్రల సతీష్ పట్టణ అధ్యక్షులు అజిత్ ఏం భిక్షం గణేష్ కనకరాజు సత్యం ఎన్ శంకర్ దశరథం గూడ రమేష్ పోషి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## 'ప్లాటినమ్ ఎవారా'తో పండుగకు రెడీ కండి

**హైదరాబాద్, డిసెంబర్02(కెరటం ప్రతినిధి)**

డిసెంబర్ నుంచి పండుగల హడావుడి ఆరంభమవుతుంది. ముందుగా క్రిస్మస్, ఆ తర్వాత సంక్రాంతి పండుగలు రానున్నాయి. ఈ పండుగలను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రత్యేకంగా రెడీ కావడానికి డ్రెస్సులు కొనుక్కుంటారు. ఇంకా ప్రత్యేకంగా రెడీ కావడానికి బంగారు ఆభరణాలు కొనుక్కుంటారు. అయితే, బంగారు ఆభరణాలకు 'ప్లాటినం ఎవారా' అద్భుతమైన కలెక్షన్ అని చెప్పవచ్చు. ఈ సీజన్‌లో మీ అందమైన దుస్తులపైన ఈ ఆభరణాలు ధరిస్తే.. మీ లుక్ ఎంతో చూడముచ్చటగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం నిజంగా విలువైనది, అరుదైనది. మనకు పరిమితంగా మాత్రమే లభ్యం అవుతుంది. అందుకే, జీవితంలోని ప్రత్యేక క్షణాలను గుర్తించుకోవడానికి ఇది అనువైనదిగా ఉంటుంది. ప్లాటినం ఎవారా చెవిపోగులు మీ అందాన్ని మరింత ఇనుమడింప చేస్తాయి. అరుదైన లోహంతో తయారైన ఈ ఆభరణంతో మీ ప్రత్యేకతను నిరూపించుకోవచ్చు. ఇతర లోహాల కంటే గట్టిగా, బలంగా ఉంటుంది. ఇది రత్నాలను సురక్షితంగా ఉంచుతుంది. వైవిధ్యమైన, అపూర్వమైన నమూనాలను క్రియేట్ చేయడానికి ఉపయోగపడుతుంది. వీటిని ధరిస్తే స్త్రీలను మరింత అందంగా మారుస్తుంది. పూజల కోసం పట్టు చీర ధరించినా, రాత్రి పార్టీకి ఆధునిక ఇండో–వెస్టర్న్ ధరించినా ప్లాటినం ఎవారా నెక్లెస్‌లు, ప్లాటినం బ్రాస్లెట్లు, చెవిపోగులు, ఉంగరాలు ఎంతో బాగుంటాయి. సమకాలీన డిజైన్‌లు, జియోమెట్రిక్ ఆకృతులు, ఆకర్షణీయమైన టెక్చర్స్ కలగలిసిన ఆభరణాలు మీ స్టైల్‌ను మరింత మెరుగు పరుస్తాయి.

మినిమల్ డిజైన్లు, వజ్రాలతో కలిసిన ప్లాటినం ఆభరణాలు 95 శాతం స్వచ్ఛతతో కూడి ఉంటాయి. ఇవి అన్ని దుస్తులకు సరిపోయేలా ఉంటాయి. ఈ ఆభరణాలు మీ ప్రతీ క్షణాన్ని అపూర్వమైన అనుభూతిగా మార్చనున్నాయి. అత్యాధునిక కలెక్షన్ నుంచి మీకు కావల్సినవి ఎంచుకోండి. ఇవి దేశంలోని ప్రముఖ ఆభరణాల షోరూమ్‌లలో లభ్యమవుతున్నాయి. ఈ ఆభరణాలు కేవలం నగలు మాత్రమే కాదు, ప్రతి యువతీ తన ప్రత్యేక ప్రయాణాన్ని, ఎదుగుదలను, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే చిహ్నాలు. ప్లాటినం నాణ్యతతో కూడి ప్రత్యేకమైన డిజైన్‌లతో రూపొందించబడింది. ఈ ఆభరణాలు జీవితంలోని ప్రత్యేక క్షణాలను జరుపుకునేందుకు సరైనవిగా చెప్పవచ్చు.

ప్లాటినం డ్రాప్స్ నెక్లెస్.. ఇది వజ్రాలతో కూడి ముత్యాల్లా మెరుస్తుంది. జీవితాన్ని ఆశాభావంతో చూడటాన్ని, ప్రతీ కోణాన్ని ఆత్మీయతతో స్వీకరించటాన్ని సూచిస్తాయి. 95 శాతం స్వచ్ఛత కలిగిన ప్లాటినంతో రూపుదిద్దుకున్న ఇది ప్రపంచంలో కొద్ది ప్రదేశాల్లో మాత్రమే లభించే అరుదైన లోహం. సంప్రదాయ దుస్తులకు ఆధునిక దుస్తులకు సరిపోతుంది. ఈ అందమైన ప్లాటినం నెక్లెస్ మిమ్మల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది.

ప్లాటినం బడ్స్ బ్రాస్లెట్.. ఈ స్లీక్ బ్రాస్లెట్ మీ ఎదుగుదల, మీరు సకాలంలో ఎలా ఉంటున్నారో ప్రతిబింబిస్తుంది. 95 శాతం స్వచ్ఛతతో తళతళలాడే ఈ సహజమైన తెల్ల లోహం, మీ విలక్షణతకు ప్రతీక. ఇది మీ ప్రత్యేకను చూపించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఒంటరిగా ధరించినా లేదా ఇతర ప్లాటినం బ్రాస్లెట్‌లతో ధరించినా ఈ ప్రత్యేకమైన డిజైన్ గ్లామర్‌ను జోడిస్తుంది. ప్లాటినం బోల్డ్ బ్యూటిఫుల్ నెక్లెస్ ఎంతో అందాన్ని ఇస్తుంది. ప్రపంచంలో పరిమిత పరిమాణంలో మాత్రమే లభ్యమయ్యే ఈ ప్లాటినం, విలక్షణమైనది, అరుదైనది. ఈ డిజైన్‌లోని బోల్డ్ మోటిఫ్స్, మీ జీవితంలో తీసుకునే ధైర్యవంతమైన నిర్ణయాలను ప్రతిబింబిస్తాయి. ఇది మీ మినిమలిస్టిక్ పూజా లుక్కు ఒక అందమైనదిగా మారుస్తుంది.

ప్లాటినం గ్రేస్‌ఫుల్ రిక్టాంగులర్ డ్రాప్ చెవిపోగులు.. ఈ అద్భుతమైన చెవిపోగులు ఆకర్షణీయమైన రిక్టాంగులర్ మోటిఫ్స్‌ల కలయిక. ఇవి మృదువుగా పటిష్ఠంగా ఉంటాయి. ఇవి మీరు ప్రత్యేకంగా ఉన్న కారణంగా వీటిని యాక్సెప్ట్ చేస్తారు. ఇది మీ అసాధారణ ప్రయాణంలో మారుతూ సాగుతున్న మార్గాన్ని సూచిస్తుంది. 95 శాతం శుద్ధమైన ప్లాటినంతో రూపుదిద్దుకున్నది ఈ ప్లాటినం. ప్రపంచంలో కొన్ని ప్రదేశాలలో మాత్రమే లభ్యం అవుతుంది. ఇది నిజంగా అరుదైనది. ఈ ప్లాటినం ఎవారా ఆభరణాలు ధరిస్తే మీ అసాధారణ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తాయి. ఈ చెవిపోగులు మీ పండగ లుక్‌ను ఆహ్లాదంగా మారుస్తాయి.